NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2013

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours | 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of  pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2013

## SECTION A

1. **వ భాగము**

**గ్రహించుట**

ఈ క్రింది ఇచ్చిన కథను చదివి అర్థగ్రహించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

# రుద్రమదేవి

ఊయలను ఊపేచేయి ఉర్విని కూడా పాలించగలదు. స్త్రీలుకూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించిన సందర్భాలు మన చరిత్రలో కోకొల్లలు. కత్తిబట్టి కదన రంగంలో దూకిన స్త్రీలూ, కలం పట్టి కవిత్వం చెప్పినవారూ, రాళ్ళు సైతం కరిగేట్లు మధురంగా పాడగలిగేవారూ మన సమాజంలో దర్శనమిస్తారు. మన చరిత్రలో వీరనారులు ఎందరో ఉన్నారు. వారిలో తలమానికం రుద్రమదేవి.



రుద్రమ, కాకతీయసామ్రాజ్యాన్ని ఏలిన గణపతిదేవ చక్రవర్తి కుమార్తె. చిన్ననాటినుండి చనువుగా తండ్రి చెంత కూర్చొని రాజ్యపాలనను నిశితంగా పరిశీలిస్తూ ఉండేది. తండ్రి ఆమెను కొడుకువలె పెంచాడు. యుద్ధవిద్యల్లో శిక్షణ ఇప్పించాడు. ఆమె అన్ని విద్యల్లోనూ ఆరితేరింది.

గణపతిదేవుని మరణం తర్వాత రుద్రమ రాజ్యాన్ని చేపట్టింది.

IEB Copyright © 2013

స్త్రీయని భావించిన సామంతులు తిరుగుబాటు చేశారు. విశ్వాసపాత్రులైన సేనాపతుల సాయంతో ఆమె తిరుగుబాటుదారులను అందర్నీ ఓడించింది. తెలుగునేలను ఏకంచేసి కాకతీయ సామ్రాజ్యాన్ని సుస్థిరం చేసింది.

రాజ్యంలో అలజడులు తగ్గిన తర్వాత ప్రజాశ్రేయస్సు వైపు దృష్టి మరల్చింది. ప్రజలకు రాజులయెడ గౌరవం కలిగించేట్లు పరిపాలన చేయడానికి నడుంకట్టింది. ప్రజల్లో జాతీయభావాన్ని, సమైక్యతనూ దేశాభిమానాన్నీ పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తించింది. పల్లెల్లో నివసించే రైతులే దేశానికి అన్నదాతలని నమ్మింది. వారు క్షేమంగా ఉంటే రాజ్యంలో కరువుకాటకాలుండవని వ్యవసాయం కోసం నీటివనరులు అభివృద్ధి పరిచింది. అన్నసత్రాలు, వైద్యశాలలు స్థాపించింది.

కన్న తల్లివలె, కనురెప్పలవలె, రక్షించే రుద్రమదేవి పాలనలో, ప్రజలు ఈతిబాధలు ఎరుగరు. వారికి భయాలూ బాధలూ లేకుండా చేసిన ప్రజాసేవాభిమాని రుద్రమ. ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న ఆదర్శ సామ్రాజ్ఞి రుద్రమ.

ఆమె కాలంలో మార్కోపోలో అనే వెనిస్ వర్తకుడు మన దేశానికి వచ్చాడు. అతడు ' రుద్రమదేవి పాలన శాంతికి, దయకు, న్యాయానికి, ధర్మానికి నిలయంగా ఉండేదని, ప్రజలకు రుద్రమ అంటే అమితమైన భక్తి' అని రాశాడు. ప్రజానురంజనమే పరమావధిగా, ప్రజారక్షణయే ఆదర్శంగా, ప్రజల సౌకర్యమే పరమధర్మంగా పవిత్రపాలన సాగించిన రుద్రమ పరిపాలకులకు ఆదర్శప్రాయురాలు. ప్రజలకు నిత్యస్మరణీయురాలు.

IEB Copyright © 2013

## ప్రశ్నలు

1. ఈ కింది పదాలకు అర్థాలు రాయండి.

1.1 భూమి (2)

1.2 సందర్భం (2)

1.3 కదనరంగం (2)

1.4 తలమానికం (2)

1.5 ఆరితేరు (2)

2. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2.1 ఊయల ఊపే చేయి సామర్థ్యమెటువంటిది? (2)

2.2 ఎవరిలో రుద్రమ తలమానికం? (2)

2.3 రుద్రమ ఎవరి కుమార్తె (2)

2.4 రుద్రమ రాజ్యానికి వచ్చినతర్వాత ఏ జరిగింది? (2)

2.5 మార్కో పోలో రుద్రమ గురించి ఏమని రాసాడు? (2)

3. కింది వాక్యాల్లోని ఖాళీలను పాఠంలోని పదాలతో పూర్తి చేయండి.

3.1 మన చరిత్రలో ____________ ఎందరో ఉన్నారు. (2)

3.2 తండ్రి రుద్రమను ____________ వలె పెంచాడు. (2)

3.3 రుద్రమ కాకతీయ సామ్రాజ్యాన్ని ____________ చేసింది. (2)

3.4 కన్నతల్లి వలె ____________ రక్షించే రుద్రమదేవి ____________ ప్రజలు ____________ ఎరుగరు. (6)

IEB Copyright © 2013

4. ఈ ప్రశ్నలకు సమాధానాలు రాయండి

4.1 రుద్రమ రాజ్యానికి వచ్చిన తర్వాత ఏంజరిగింది ? (2)

4.2 ఎటువంటి ప్రజాసేవాభిమాని రుద్రమ ? (2)

4.3 రుద్రమ ప్రజాశ్రేయస్సుకోసం ఏంచేసింది ? (2)

4.4 మార్కో పోలో రుద్రమ గురించి ఏమని రాసాడు ? (2)

4.5 పరిపాలకులకు రుద్రమ ఏల ఆదర్శనీయురాలు ? (2)

5. ఈ క్రింది వాక్యములను సరిగా తిరిగ వ్రాయండి.

5.1 ఉన్నారు చరిత్రలో వీరనారులు ఎందరో మన. (2)

5.2 రుద్రమదేవి తలమానికం వారిలో . (2)

5.3 కొడుకు వలె ఆమెను పెంచాడు తండ్రి . (2)

5.4 ఉర్విని ఊపేచేయి కూడా ఊయలను
పాలించగలదు. (2)

6. ఈ క్రింది పదములను కలిపి వ్రాయండి (సంధులు)

6.1 నాన్న + అమ్మ (2)

6.2 ఏది + అయినా (2)

6.3 పెద్ద + అక్క (2)

6.4 ముఖ్యము + అయిన (2)

6.5 నిద్దుర + నుంచి (2)

**[60]**

## SECTION B

1. వ భాగము

ఈ క్రింది ఇచ్చిన పాఠము చదివి ప్రశ్నలకు జవాబుల వ్రాయండి.

## నిజమైన స్నేహం

టోంగాట్ గ్రామంలోని పాఠశాలలో రాణి ఆరవతరగతి చదువుతుంది. ఆమె వయస్సు 11 సంవత్సరములు.

ఒకనాటి మధ్యాహ్నం లంచ్ సమయంలో స్నేహితులతో కలిసి రాణి బడి పక్కనే ఉన్న బావి దగ్గరకు మంచినీళ్ళు తాగటానికి వెళ్ళింది. అప్పుడు రాణి స్నేహితురాలు శాంతి బకెట్‌తో నీళ్ళు తోడుతూ ప్రమాదవశాత్తు బావిలో పడిపోయింది.

అది చూసి బయట ఉన్న పిల్లలు కేకలు వేశారు. బావిలో పడిపోయిన శాంతి ఊపిరాడక కాళ్ళు, చేతులు కొట్టుకుంటూ నీళ్ళల్లో మునకలు వేస్తున్నది. రాణి సహాయం కోసం చుట్టూ చూసింది. సహాయపడటానికి పెద్దలు ఎవరూ లేరు. చావు బతుకులో ఉన్న స్నేహితురాలిని ఎలాగైనా రక్షించాలని రాణి వెంటనే బావిలోకి దూకింది. నీళ్ళలో ఊపిరాడక మునకలు వేస్తున్న శాంతిని అతి కష్టం మీద పట్టుకోగలిగింది. నెమ్మదిగా ఒక పక్కకి లాక్కొని వచ్చింది.

ఇంతలో బయట ఉన్న అరుపులు విని బడిలోని వారందరూ పరిగెత్తుకొని వచ్చారు. శాంతిని, రాణిని వారు బయటకు తీశారు. రాణి ధైర్యాన్ని అందరూ మెచ్చుకున్నారు. ప్రభుత్వం వారు ఆమె సాహసాన్ని గుర్తించి రాణికి "జాతీయ బహుమతిని" ఇచ్చారు.

రాణి వంటి స్నేహితులే మనకు ఆదర్శం

IEB Copyright © 2013

1.1 ఖాళీలను పూరించండి.

1.1.1 రాణి ___________ తరగతి బాలిక. (2)

1.1.2 శాంతి బకెట్‌తో ___________ తోడుతున్నది. (2)

1.1.3 రాణి ధైర్యాన్ని అందరూ ___________ (2)

1.2 ఈ క్రింది ప్రశ్నలకు అవున/కాదు జవాబు వ్రాయండి.

1.2.1 రాణి బావి దగ్గరకు ఆటలాడటానికి వెళ్ళింది. (2)

1.2.2 శాంతి బకెట్‌తో నీళ్ళు తోడుతూ బావిలో పడిపోయింది. (2)

1.2.3 స్నేహితురాలిని రక్షించాలని వల్లీ రాణి పారిపోయింది. (2)

1.3 ఈ క్రింది వాక్యములను సరిగా తిరిగి వ్రాయండి

1.3.1 పాఠశాలలో రాణి టాంగాటూ చదువుతుంది ఆరవ తరగతి. (2)

1.3.2 శాంతిలో బావి పడింది (2)

1.3.3 బడిలోని వారందరు బాలికల పరుగెత్తుకొని అరుపులు విని వచ్చారు. (2)

1.3.4 బావిలో రాణి దూకింది వెంటనే. (2)

**[20]**

2. వ భాగము

ఈ క్రింది ఇచ్చిన పద్యమును చదివి దాని తగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

## పాలవెన్నెల

పాల వెన్నెల, మురిపాల వెన్నెల।
చిట్టి పాప పెదవిపైన
చిందు వెన్నెల, కను విందు వెన్నెల॥

పాల వెన్నెల, నవరసాల వెన్నెల।
కలువ,కన్నె బుగ్గపైన
కదలు వెన్నెల, సిగ్గు లొదవు వెన్నెల॥

పాల వెన్నెల, అందాల వెన్నెల।
పారిజాత విరులపైన
పరచు వెన్నెల, మైమరచు వెన్నెల॥

పాల వెన్నెల, ముత్యాల వెన్నెల।
చకోరాల కొరకు భువికి
జారు వెన్నెల, పొంగారు వెన్నెల॥

పాల వెన్నెల, సరదాల వెన్నెల।
పాపలాటలాడ, సాయ
పడెడి వెన్నెల, ముద మిడెడి వెన్నెల॥

IEB Copyright © 2013

## ప్రశ్నలు

2.1 ఈ పద్యమునకు ఖాళీలను పూర్తి చేయండి:

2.1.1 పాల వెన్నెల, ________ వెన్నెల! (2)

2.1.2 కలువ, కన్నె ________ (2)

2.1.3 కదలు వెన్నెల, ________ వెన్నెల ! (2)

2.1.4 పాల వెన్నెల, ________ వెన్నెల

పరిజాత విరులపైన (2)

2.1.5 పరుచు వెన్నెల, ________ వెన్నెల ! (2)

## నీవూ – నేనూ

నీ కన్నుల వెలుతురులో
నే కన్నులు తెరిచాను
కనులు తెరచి నే నిది భూ
లోకమనే మరిచాను.

నీ పెదవులు కరచినాను
నను నేనే మరచినాను
మరచి ఇంద్రలోక సుధా
మాధురిలో నిలచినాను.

నీ చెక్కిలి నొక్కినాను
నే హిమగిరు లెక్కినాను
గాలి ఈలవేయ శివుని
లీల నాట్య మాడినాను.

నీ నడుమును చుట్టినాను
నింగి కొసలు ముట్టినాను
ప్రణయ కళా సీమ లేలి,
పంచాస్త్రుని కొట్టినాను.

IEB Copyright © 2013 

ప్రశ్నలు

2.2 క్రింద ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

2.2.1 నేను నా కన్నులు ఎప్పుడు తెరిచాను? (2)

2.2.2 నా కన్నులు తెరిచినప్పుడు, ఏం అయింది? (2)

2.3 క్రింది పదములకు అర్థం వ్రాయండి

2.3.1 హిమగిరి (2)

2.3.2 ఇంద్రలోకము (2)

2.3.3 మాధురి (2)

**[20]**

**Total: 100 marks**

IEB Copyright © 2013